# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12శనివారం15 ఫిబ్రవరి2025

Digital Edition


# మంత్రి పదవులిస్తే విలీనానికి సై..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాజకీయాల్లో సంచలన మార్పులు జరగబోతున్నట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్లో చేర్చుకునేందుకు సీఎం రేవంత్ బిగ్ స్కెచ్ వేస్తున్నట్లు తెలుస్తోంది.అంతేకాదు ఇప్పటికే దీనిపై ఢిల్లీ పెద్దలతో చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ లో చేరాలనుకుంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొన్ని కండీషన్లు పెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్లో విలీనం చేస్తే ఇప్పటికే పార్టీ మారిన వారితో కలిపి మొత్తం 26 మంది అవుతారు. అయితే కొత్తగా వచ్చే వారిలో నలుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని షరతులు పెడుతున్నారట. ఇప్పటికే చేరిన వారిలో ఇద్దరికి, చేరబోయే వారిలో మరో ఇద్దరికి మినిస్టర్ పోస్టులు ఇవ్వాలని అడుగుతున్నారట. దీనిపై కాంగ్రెస్ లో అంతర్గత చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది.బీఆర్ఎస్ లో 38 మంది ఎమ్మెల్యేలుగా గెలుపొందగా 10 మంది ఇప్పటికే కాంగ్రెస్లో చేరారు. ఈ తరుణంలో బీఆర్ఎస్ ఫిరాయింపులపై న్యాయపరమైన పోరాటం చేస్తోంది. సుప్రీంకోర్టులో కేసు వేయగా వారందరికీ నోటీసులు వచ్చాయి. ఈ తరుణంలోనే మరో 16 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరితే 2/3 మెజారిటీ షరతు పూర్తైతే బీఆర్ఎస్ఎల్పీ విలీనం దాదాపు ఖాయమైనట్లే. అలా జరిగితేనే న్యాయపరంగా ఇబ్బందులు తలెత్తవని కాంగ్రెస్ ఆలోచిస్తోంది





# తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సర్కారు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పి ఎ సి ఎస్) పాలక వర్గ గడువును పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 904 సహకార సంఘాల కాల పరిమితి, 9 డీసీసీబీ ఛైర్మన్ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. ఆయా పాలక వర్గాల పదవీ కాలాలకు ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ మొదలవ్వాల్సి ఉండగా..ఇంతవరకు ఎలాంటి ప్రకటన విడుదల కాకపోవడం గమనార్హం.ఫిబ్రవరి 15 నాటికే గడువు ముగుస్తున్నా.. ఇంత వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ప్రకటన విడుదల కాలేదు. ప్రస్తుతం ఉన్న పాలక వర్గాల రేపటితో గడువు ముగియనుండగా.. ప్రభుత్వం ప్రస్తుత పాలక వర్గాల గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే స్థానిక ఎన్నికల అనంతరమే వీటికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా దీన్ని బట్టి తెలుస్తోంది. పదవీ కాలం పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నందుకు సహకార సంఘాల పాలక వర్గాలు, డీసీసీబీ ఛైర్మన్లు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.






ALL INDIA CONGRESS COMMITTEE

K.C. VENUGOPAL, M.P.
General Secretary

24, AKBAR ROAD,
NEW DELHI-110 011

February 14, 2025

PRESS RELEASE

Hon'ble Congress President has appointed the following party functionaries as AICC General Secretaries/In-charges of the respective States/UTs, with immediate effect.

General Secretaries

| SL | Name | State/UT |
|---|---|---|
| 1. | Shri Bhupesh Baghel | Punjab |
| 2. | Dr. Syed Naseer Hussain | Jammu & Kashmir and Ladakh |

Dr. Syed Naseer Hussain has been relieved from his role attached to the Hon'ble Congress President's office.

In-charges

| SL | Name | State/UT |
|---|---|---|
| 1. | Smt. Rajani Patil | Himachal Pradesh & Chandigarh |
| 2. | Shri B.K. Hariprasad | Haryana |
| 3. | Shri Harish Chaudhary | Madhya Pradesh |
| 4. | Shri Girish Chodankar | Tamil Nadu & Puducherry |
| 5. | Shri Ajay Kumar Lallu | Odisha |
| 6. | Shri K. Raju | Jharkhand |
| 7. | Ms. Meenakshi Natarajan | Telangana |
| 8. | Shri Saptagiri Sankar Ulaka | Manipur, Tripura, Sikkim & Nagaland |
| 9. | Shri Krishna Allavaru | Bihar |

The party appreciates the contributions of the following outgoing General Secretaries/In-charges.

1. Shri Dipak Babria
2. Shri Mohan Prakash
3. Shri Bharatsinh Solanki
4. Shri Rajeev Shukla
5. Dr. Ajoy Kumar
6. Shri Devender Yadav

All other General Secretaries and In-charges will continue to serve in their



# తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది..కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు.

# 19న కేసీఆర్ ఎంట్రీ...

ప్రజా గొంతుక డెస్క్ భారత రాష్ట్ర సమితి చీఫ్ కేసీఆర్ మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్ అయ్యేందుకు రెడీ అయ్యారు. ఈ నెల 19 వ తేదీన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రకార్యవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ అధినేత కె.చంద్రశేఖర్ రావు గారు నిర్ణయించారు.మేరకు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె.టి.రామారావు కు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అధినేత ఆదేశాల మేరకు%ా%ఈనెల 19 వ తేదీన మధ్యాహ్నం 1 గంటనుండి హైద్రాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో పార్టీ విస్రృత స్థాయి సమావేశం జరగనున్నది



# నేను ఆఖరి రెడ్డి సీఎం అయినా ఓకే

ప్రజా గొంతుక డెస్క్ కొందరుఅంటున్నట్టుగా తానే తెలంగాణకు ఆఖరి రెడ్డి సీఎం అయినా ఓకేనని.. కుల గణనలో ఎలాంటి తప్పులు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన కుల గణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా సీఎం మాట్లాడారు.తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమశిక్షణ గల ముఖ్యమంత్రిగా తాను బాధ్యత తీసుకున్నానని.. ఇది తన నిబద్ధత అని చెప్పారు. తన కోసం, తన పదవి కోసం కుల గణన చేయలేదని.. త్యాగానికి సిద్ధపడే కులాల లెక్కలు పక్కగా తేల్చామన్నారు.



# రేషన్‌కార్డుదారులకు గుడ్‌న్యూస్..

## సన్న బియ్యం సిద్ధం చేస్తున్న అధికారులు!

ప్రజా గొంతుక డెస్క్ మీకు తెల్ల రేషన్‌కార్డు ఉందా.. రేషన్ కార్డుపై ప్రస్తుతం పంపిణీ చేసే దొడ్డు బియ్యం తినలేకపోతున్నారా.. అయితే ఈ వార్త మీ కోసమే.తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది.తెలంగాణ ప్రభుత్వం తెల్ల రేషన్‌కార్డుదారులకు శుభవార్త చెప్పింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తోందిమార్చి నుంచి తెల్ల రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం మొదట నిర్ణయించింది. ఈమేరకు బియ్యం సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సివిల్ సప్లయ్ అధికారులకు సూచించారు. అయితే ధాన్యం మరాడించడంలో జరుగుతున్న జాప్యంలో మార్చిలో బియ్యం పంపిణీ జరిగే అవకాశం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తెలుగువారి తొలి పండుగ నేపథ్యంలో అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తే బాగుంటుందన్న ఆలోచనలో సీఎం ఉన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ కూడా అమలులో ఉంది. ఇక పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ఇప్పట్లో జరిగేలా లేవు ఈ క్రమంలో ఏప్రిల్ నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తారని సమాచారం.



# కరకగూడెం మండలంలో శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి జాతరకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్

## గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మినిస్టర్ సీతక్క గారు పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు







13.02.2025

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపినపాక నియోజకవర్గం కరకగూడెం మండలంచిరుమళ్ళ గ్రామం ప్రజా గొంతుక ప్రతిని ధిఈ రోజు చిరుమళ్ల గ్రామం లో జరుగుతున్న వనదేవతల జాతర శ్రీ సమ్మక్క సారక్క జాతర కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి %ు% మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు ఘన స్వాగతం పలికిన పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మక్క సారక్క కమిటీ సభ్యులు అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గుర్తు పట్టలేనంతగా మారిపోయినరవితేజ.



.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఫొటోలో ఉన్న హీరోను గుర్తు పట్టారా..? సరిగ్గా ఒక్క సెకన్ ఆగి చూస్తే కానీ ఆ హీరో ఎవరో గుర్తు పట్టడం కాస్తా కష్టమే.ఈ ఫొటోలో ఉన్న హీరో ఎవరో కాదు.. మాస్ రాజా రవితేజ.తెలుగు ఇండస్ట్రీలో రవితేజ క్రేజ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన రవితేజ , ఆ తర్వాత క్యారెక్టర్ ఆరిస్టుగా మారి పలు సినిమాల్లో నటించారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన 'నీకోసం' సినిమాతో హీరోగా అవతారం ఎత్తిన రవితేజ, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం' సినిమాతో సక్సెస్ ఫుల్ హీరోగా మారారు.ఆ తర్వాత వరుస సినిమాలు చేస్తూ స్టార్ హీరో స్థాయికి రవితేజ ఎదిగారు. గతంలో రవితేజ పలు హీరోల సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించారు, తర్వాత ఆ హీరోలే రవితేజ సినిమాల్లో క్యారెక్టర్ ఆరిస్టులుగా నటించారు. అందరి హీరోల అభిమానులు రవితేజను అభిమానిస్తుంటారు. ఇప్పటికి కూడా యంగ్ హీరోలకు రవితేజ గట్టి పోటీనిస్తున్నారు.అయితే గత కొంతకాలంగా రవితేజ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపించలేకపోతున్నాయి.ధమాకా' సినిమా తప్పిస్తే, ఆయన నటించిన సినిమాలు ఫ్లాప్‌లుగా నిలిచాయి. కొన్ని సినిమాలు అయితే ఎప్పుడు వచ్చాయో కూడా తెలియని పరిస్థితి. దీంతో రవితేజ జోరు కాస్తా తగ్గినట్టే కనిపిస్తోంది. మార్కెట్ ఆయన డిమాండ్ కూడా పడిపోయింది. ఇదే సమయంలో రవితేజ ఫేస్‌లో కూడా చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. రవితేజకు వయస్సు మీద పడినట్టు ఆయన ఫేస్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా రవితేజకు సంబంధించిన ఓ ఫొటో బయటకు వచ్చింది.ఈ ఫొటోలో రవితేజను గుర్తు పట్టడం చాలా కష్టంగా మారింది.రవితేజ లుక్ మొత్తం మారిపోయింది.

# పెద్ద గ్రామాలకు రెండు ఎంపీటీసీ స్థానాలను లను కేటాయించాలి

## బిఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల కమిటీ డిమాండ్



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట రూరల్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం వీడుదల చేసిన ఎంపీటీసీ ల ఓటరు లిస్ట్ ప్రకారం 1.బాంజీపేట 1796 ఓట్లు2.చేంద్రయ్య పల్లి 1909 ఓట్లు 3.రాజు పేట 2025 ఓట్లు4.లక్నేపల్లి 2547 ఓట్లు5.కమ్మ పల్లి 2813 ఓట్లు 6.ఇటుకాల పల్లి 4904 ఓట్లు7.గురిజాల 6029 ఓట్లు గా విభజించారని ఈ యొక్క ఎంపీటీసీ లలో గురిజాల అదేవిధంగా ఇటుకాల పల్లి స్థానాలు ఓట్ల పరంగా చాలా పెద్దగా ఉన్నాయనీ ఆయొక్క ఎంపీటీసీ స్థానాలను ఒక్కొక్క దానిని రెండు ఎంపీటీసీ లు చేయలని డిమాండు చేశారు.అభివ్రుది నిధుల కేటాయింపు లో ఎంపీటీసీ ల పరంగా నిధుల కేటాయింపు జరుగుతుంది కాబట్టి పెద్ద ఎంపీటీసీ లకు అభివ్రుది కీ ఆటంకం కలిగే అవకాశం ఉంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యం కోసం ఎంపీటీసీలను ఒక్కొక్క దాన్ని రెండు గా విభజించలని తెలిపారు.అదికారులు అప్రజాస్వామికంగా ఎంపీటీసీ ల విభజన చేశారని దానిని మరల పునఃపరిశీలన చెసి విభజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు,మోతే పద్మ నాభ రెడ్డి,మోటూరి రవి,కందుల రాజీ రెడ్డి,పుప్పాల బిమయ్య,దార రాజేందర్,పాశికంటి శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు

# పుల్వామా దాడిలో అమరులైన వీర జవానులకు ఘన నివాళులు.

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్నటువంటి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో2019 ఫిబ్రవరి 14న జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళు న్న వాహనాల కాన్వాయ్ మీద లేథి పురా(అవంతిపురం సమీపంలో) కారుతో ఆత్మహుతి దాడి జరిగింది. ఈ దాడి కారణంగా 40 మంది (సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ) సి ఆర్ పి ఎఫ్ సైనికులు మరణించిన రోజు ఈ రోజు కావున ఈరోజు ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో రిటైర్డ్ ఏఎస్ఐ బైరు నరసింహారావు ఆధ్వర్యంలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. నాయకులు సుబ్బయ్య చౌదరి. నాళం సత్యనారాయణ. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. ఎస్ రాజబాబు. మురళీకృష్ణ. బందు నరసింహారావు. దాసు. ఐలయ్య. రాంబాబు. పంపన సత్యనారాయణ. పరిటాల సుబ్బారావు. బి రాజు. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నియామకం. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. 14/02/25.



తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం స్థానిక కళాభారతి లో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులుగా నియమించబడిన హెడ్ మాస్టర్స్, టీచర్స్ లకు పోక్సో చట్టం పై ఒక రోజు ఓరియన్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనీ, వీటిలో భాగంగా జిల్లాలో ప్రతి స్కూల్ నుండి ఒక ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు హెడ్ మాస్టర్ లను ఎంపిక చేసి వారికి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ వీధుల పైన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ చిల్డ్రన్స్ ఇన్ స్కూల్ కాన్సెప్ట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొట్టమొదటగా కామారెడ్డి జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ కి యునిసేఫ్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థవంతంగా పరిష్కరించే పరిజ్ఞానం హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్స్ కి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వివిధ రకాల వేధింపుల గురించి వివరించడం జరిగింది. జిల్లాలో సమర్థవంతమైన పాఠశాలలను తయారు చేసే దిశగా ప్రతి పాఠశాలలో సిబ్బందికి చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. పోక్సో చట్టం పై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగిఉండాలనై తెలిపారు. సీసీ టీవీ కెమెరాల పనితీరును ,అన్ని ప్రదేశాలలో కవరేజ్ ఉండే విధంగా చర్య తీసుకోవాలని సూచించారు. విద్యార్థిని లకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించాలని తెలిపారు. వేధింపుల సంఘటనలు జరిగినప్పుడు అట్టి విషయాన్ని రిపోర్ట్ చేసే విధంగా విద్యార్థిని లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్, వరండాలలో సీసీ టీవీ లను ఏర్పాటుచేయాలని సూచించారు. విద్యార్థిని లను స్వంత పిల్లల్లాగ చూడాలని తెలిపారు. అవగాహన కార్యక్రమాలంలో ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పాఠశాలల్లో ఈ చట్టాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి సుమారు 500 మంది హెడ్ మాస్టర్ లకు, ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సి.డబ్ల్యు,సి. మెంబర్ స్వర్ణలత మాట్లాడుతూ, ఆడపిల్లలు హింసకు గురికాకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ డేవిడ్ రాజ్, రెసిడెన్షియల్ పాఠశాలల హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు పలువురు హెడ్ మాస్టర్స్, ఉపాధ్యాయులకు బ్యాడ్జెస్ లను కలెక్టర్ పంపిణీ చేశారు.

# నేటి దూడలే రేపటి పాడి పశువులు

## ఐనోల్ లో గ్రామంలో మేలు జాతి దూడల ప్రదర్శన

### జిల్లా పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధికారి డా. జివి రమేష్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట మండలం ఐనొల్ ప్రాథమిక పశువైద్య కేంద్రంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పశువులకు జన్మించిన మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరానికి జిల్లా పశువైద్య,పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్ హాజరైనారు. ఈ శిబిరంలో 43 ముర్రా,9 ఒంగోలు జాతి దూడలను ప్రదర్శించారు. రైతులను ఉద్దేశించి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఇంటిలో పుట్టిన దూడలను శాస్త్రీయ పద్ధతిలో పోషించినట్లైతే అవి ఆరోగ్యంగా పెరిగి పెద్దవై మంచి పాడి పశువులగా వృద్ధిచెందుతాయి అన్నారు. దూడల పుట్టిన వెంటనే ముక్కు



రంధ్రాలను శుభ్రం చేయాలి, బొడ్డు కత్తిరించి టించర్ అయోడిన్ అద్దాలి, పుట్టిన ఒక గంట లోపు ముర్రుపాలు తగినంతగా త్రాపించలి. పుట్టిన 10వ రోజు మొదటిసారి నట్టల మందు త్రాపించాలి. తదుపరి ప్రతి 21రోజులకు ఒక్కసారి 3 నెలల వరకు త్రాపించలి. దూడకు ప్రతిరోజూ దాని శరీర బరువును బట్టి ఉదయం,సాయింత్రం పాలు త్రాపించలి. దూడలకు 4 నెలల వయస్సులో గాలికుంటు వ్యాధి,తదుపరి గొంతు వాపు, జబ్బవాపు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. చిన్న వయస్సు లో దూడల పోషణ యెడల శ్రద్ధ చూపించిన యెడల అవి పెరిగి మంచి పాడి పశువులగా వృది చెందుతాయి .ఈ శిబిరంలో 60 దూడలకు నట్టల నివారణ మందులు తగ్గించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐనోల్ పశువైద్య అధికారి డా.సుష్మ, జె.వి.ఒ కుమార్,92 మంది రైతులు పాల్గొన్నారు.

E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక





# కామారెడ్డి పంచముఖికాలనీ లోని

## పార్కు ను తనిఖీ చేసిన. జిల్లా. కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.కామారెడ్డి మున్సిపల్ పరిధిలో శానిటేషన్, పార్క్ లో నిర్వహణ, వాటరింగ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని పంచముఖి హనుమాన్ కాలనీ లోని పార్క్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. తొలుత పార్కు ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, పట్టణంలో పార్కు లను అభివృద్ధి పరచాలని, పిల్లలు ఆదుకునేందుకు పరికరాలు ఏర్పాటు చేయాలని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటుచేయాలని తెలిపారు. పార్క్ లలో మొక్కలు నాటి సంరాక్షించాలని, గతంలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని తెలిపారు. పార్కుల అభివృద్ధికి ఆయా వార్డుల్లోని వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్ ల సహకారం తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు పార్కుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని, షేడ్ కోసం గ్రీన్ నెట్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ రోజు వారీ నిర్వహించాలని, పట్టణంలో చెత్త కుప్పలు కనబడుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని సుందరంగా ఉంచే విధంగా ప్రణాలికలు తయారు చేయాలని అన్నారు. మోడల్ పార్కు లను తయారు చేయాలని, పార్కు ల వద్ద విద్యుత్ బల్బ్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో మున్సిపల్ ద్వారా చేపడుతున్న శానిటేషన్ పనులు, వాటరింగ్, పార్కుల అభివృద్ధి పనుల వివరాలు రోజు వారీ సమర్పించాలని తెలిపారు. అనంతరం పార్క్ లో కలెక్టర్ మొక్కను నాటి, నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శంకర్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఎస్సి వర్గీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి మాల మహానాడు నాయకుల డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శుక్రవారం మాల మహానాడు నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకి అనుకూలంగా తీర్మానం చేయటాన్ని తెలంగాణ మాల మహానాడు నాయకులు తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే ఎస్సి వర్గీకరణకి చేసిన తీర్మానాన్ని రద్దు చేయలని డిమాండ్ చేశారు.సమీర్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదిక తప్పుల తడక ల ఉందన్నారు. నిజంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఎస్సిల అభివృద్ధి మీద నిజమైన ప్రేమ ఉంటే ఎస్సి లకు జనాభా ప్రతిప్రదికన 20% రిజర్వేషన్లను పెంచాలన్నారు. అంతే కానీ ఉన్నదాన్నే పంచి మాలో మేమె కొట్టుకొనెల చేయటం తగదన్నారు.రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న ఎస్సి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయటాన్నీ మాల మహానాడు నాయకులు తీవ్రంగా ఖండించారు.ఇప్పటికైనా ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకమైన వర్గీకరణను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి నిచకోలా రామ్ చందర్ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేకమైన వర్గీకరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు జిల్లా ఇంచార్జ్ లింగాల జలపతి, జిల్లా అధ్యక్షులు రావుల లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు చిప్పరి కరుణాకర్, పులి రాజా రామ్,పులి మధునేష్, సీనియర్ నాయకులు పిట్టల ఈశ్వర్,పులి తిరుపతి, పులి వినేశ్, శ్రీనివాస్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి శుక్రవారం వాటరింగ్ డే నిర్వహించాలి. జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.ప్రతీ శుక్రవారం వాటరింగ్ డే కార్యక్రమాన్ని తప్పని సరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున స్థానిక కళాభారతి ముందుగల మొక్కలకు నీటిని పోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతీ శుక్రవారం మొక్కలకు నీటిని పొయాలని, ముఖ్యంగా ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నాటిన మొక్కలు, చెట్లకు నీటిని పోయాలనీ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని పార్క్ లు, మీడియన్, రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు వాటరింగ్ చేయాలని మున్సిపల్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈ శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్,గంజాయి ఎక్కడ వాడిన కఠిన చర్యలు తీసుకుంటాం

## మధుసూదన్ రెడ్డి ఏసీపీ చౌటుప్పల్




ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏసీపీ మధుసూదన్ రెడ్డి,సిఐ మన్మథ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ చేతులమీదుగా పోస్టర్ విడుదల చేశారు.డ్రగ్స్,గంజాయి అవగాహన సదస్సులు డివైఎఫ్ఐ పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తాం.గ్రామాలలో డ్రగ్స్,గంజాయి ఎక్కడ వాడిన కఠిన చర్యలు తీసుకుంటాం అని ఏసీపీ సిఐ అన్నారు.పోస్టర్ ఆవిష్కరణలో ఎస్ ఐ యాదగిరి గౌడ్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు బోదాస్ నరేష్, గుడ్డేటి సూర్జిత్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నాయకులు మానే కుమారస్వామి, ఖాసీం మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మండల. జిల్లా ప్రాదేశిక ఎన్నికలు

## సవ్యంగ్గ నిర్వహించాలి. జిల్లా రెవిన్యూ అదనపు. వి. విక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.

మండల, జిల్లా ప్రాదేశిక నియోజక వర్గాల ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలకు, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాలకు జరిగే ఎన్నికలు సమర్ధవంతంగా ఎన్నికల నియమావళి మేరకు ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందజేసిన రూల్స్ పుస్తకాలను చదవాలని, ఎన్నికల నియమ నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, ఉపసంహరణ, అప్పీలు, తదితర విషయాలను శిక్షణలో తెలుసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ లను మాస్టర్ ట్రైనర్ ఇవ్వడం జరుగుతున్నదని , ఏమైనా సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణలో జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.




# రక్తదాతలకు షబ్బీర్ అలీ అండ

జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్ ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.



కామారెడ్డి/బీబీపేట్, ఫిబ్రవరిబీ14 తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి బహుమతిగా ఒక హెల్మెట్ పొందాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు 15 వ తేదీ శనివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ సలహదారు షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం వారికి బాసటగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు హెల్మెట్ దరించక చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని రక్తదానం చేసిన ప్రతి రక్తదాతకు షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతిగా అందిచే హెల్మెట్ రక్షణ కవచంలా ఉపయోగపడనుందన్నారు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారులకు రక్తం, రక్తదాతలకు హెల్మెట్ అందించే కార్యక్రమంతో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఇదే నిదర్శనమన్నారు యువత పెద్దఎత్తున రక్తదానం చేసి హెల్మెట్ బహుమతిగా పొంది మెగా రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని ఆయన కోరారు

# శ్రీ శివభక్త మార్కెండేయ దేవస్థానము ముందు రోడ్డును సిసి రోడ్డుగా చేయండి


ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలోని 11 వ వార్డ్ లో మార్కెండేయ దేవస్థానం తూర్పు భాగం లో ఉన్న రోడ్డును సగం భాగమే సిసి రోడ్ వేసి దేవస్థానం ముందు భాగంలో మాత్రం వేయలేదు. దేవస్థానం లో భావనా ఋషి భద్రావతి స్వామి వారి కళ్యాణ కార్యక్రమం ఉండటం వల్లన దేవాలయానికి వచ్చే భక్తులకు రోడ్ సరిగ్గా లేనందున చాలా ఇబ్బంది పడ్డారు.వార్డ్ లోని పరిస్థితులపై దృష్టి పెట్టి సిసి రోడ్ వేయించాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కు శ్రీ శివభక్త మార్కెండేయ దేవాలయం కమిటీ అధ్యక్షులు గోశిక నరసింహా వినతి పత్రం అందజేశారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి



నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన మాసంపెల్లి సుకన్య-సుధాకర్ దంపతుల కుమారుడు అభిలాష్-అభినయ ల వివాహమహోత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,




# వెంకటేశం గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిడిపి నేతలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండల పట్టణ కేంద్రంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి వర్కల వెంకటేశం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి మరియు మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మున్సిపల్ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ టీడీపీ నాయకులు నల్ల పర్వతాలు యాదవ్,గుమ్మడి అంజిరెడ్డి, పోలజు గోవిందా చారి, యాట వెంకటేశం,తడక కోటేశ్వర్,సిలివేరు రాజు,చిన్నం కృష్ణ,బొదుల గణేష్,తురిపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ పోటీలలో నలగొండ జిల్లా కు చెందిన క్రీడాకారిణి ఎంపిక..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్ :నల్లగొండ జిల్లా :ఫిబ్రవరి:14




తెలంగాణ రాష్ట్ర మహిళా సీనియర్ కబడ్డీ పోటీలలో నల్గొండ జిల్లా నుండి హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేటకు చెందిన ఆయేషా క్రీడాకారిణి ఎంపిక కావడం వలన కోచ్ అన్వర్ ఖాన్ జిల్లా స్థాయి కబడ్డీ అసోసియేషన్ మరియు రాష్ట్ర స్థాయి కబడ్డీ అసోసియేషన్ అభినందనలు తెలుపుట జరిగినది...ఫిబ్రవరి 15,16,17,18 తేదీలలో హర్యానాలో జరగబోయే 71 వ సీనియర్ మహిళా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు నుండి గ్రామీణ క్రీడాకారిణి సత్తా చాటడానికి రేపు ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుండి హర్యానాకు బయలుదేరుట జరుగుతున్నది...గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్ లో ఉన్నటువంటి సాయి అకాడమీకి తెలంగాణ రాష్ట్రం నుండి ఆయేషా క్రీడాకారీనకు ఖేలో ఇండియా భారత మహిళా కబడ్డీ జట్టు శిక్షణ శిబిరమునకు ఎంపిక కావుట జరిగినదిఇబ్రహీంపేట ను రాష్ట్ర సరిహద్దులు దాటి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా తన ఆట ప్రతిభ కనబరచాలని గ్రామ పెద్దలు మరియు మున్సిపాలిటీ ప్రజలు క్రీడాకారిని అభినందిస్తూ పట్టణ ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు...

## “తహసీల్దార్ రాఘవరెడ్డి గొప్ప మనసు నిరుపేద యువకుడికి అండగా నిలిచిన మణుగూరు తహసీల్దార్”

పెద్దిపెల్లి గ్రామానికి చెందిన పొడియం





దేవా ఇటీవల తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగిపోయింది. అతను హాస్పిటల్‌లో చేరినా, ఆరోగ్య శ్రీ కార్డు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆపరేషన్ చేయించుకునే అవకాశం లేకుండా పోయింది. వైద్యులు అతని కాలి శస్త్రచికిత్స కోసం ?90,000 ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మణుగూరు మండల తహసీల్దార్ రాఘవరెడ్డి గారు మానవతా ధృక్పథంతో స్పందించి, స్వంత డబ్బులతో అతన్ని హైదరాబాద్‌కు పంపించి, ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం పొందేలా చర్యలు తీసుకున్నారు. తహసీల్దార్ గారి చొరవతో దేవాకు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించబడింది, ప్రస్తుతం అతని ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోంది. తహసీల్దార్ రాఘవరెడ్డి గారి మానవీయ స్పందన పట్ల గ్రామస్థులు, దేవా కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, “ఇలాంటి మంచి అధికారులే సమాజానికి అవసరం” అని ప్రశంసించారు. “పేదవాళ్ల కష్టాలను చూసి వెనుకంజ వేయకుండా, తన సొంత డబ్బులతో సహాయం చేసి ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స అందించడానికి ప్రయత్నించడం తహసీల్దార్ గొప్ప మనసు....

## హలో ఆర్ఎంపి, పిఏంపి చలో హైదరాబాద్ డివిజన్ కార్యదర్శి కే భరత్ కుమార్

**ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట**



నర్సంపేట డివిజన్/ హలో గ్రామీణ వైద్యుడ చలో హైదరాబాద్ ఈనెల 18వ తారీకు మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంఘాల ఉమ్మడిగ్రామీణ వైద్యుల బహిరంగ సభ కు ప్రతి గ్రామీణ వైద్యుడు హాజరు కావాలని అనుభ వ వైద్యుల సంఘాల సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షులు అనుభవ వైద్యులసంఘాల రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకటనారాయణ పిలుపునిచ్చారు. దశాబ్దాల కాలం నుండి ఆర్ఎంపీల పీఎంపీల చట్టబద్ధత కోసం పోరాడుతున్న తరుణంలో దివంగత ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒక జీవో 429/1273ఇచ్చినారు. వారి మరణానంతరం దశాబ్ద కాలం పాటు ఎలాంటి గుర్తింపు రాలేదు మరల 2024 కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టింది. మరలా ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కావున ఆ జీవో ప్రకారం గుర్తింపు ఇచ్చి గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని దానికి అనుగుణంగానే రేపు జరగబోయే ఆర్ఎంపీ, పిఏంపి ల బతుకు భరోసా బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు మన సెలబస్ తయారుచేసిన జన విజ్ఞాన వేదిక ప్రొఫెసర్ బ్రహ్మ రెడ్డి జన విజ్ఞాన దర్శని అధ్యక్షులు రమేష్ రాష్ట్రంలో ఉన్న అన్ని సంఘాల నాయకులు, పాల్గొంటున్నారు గ్రామీణ వైద్య సోదరులు మన కోసం జరుగుతున్న ఈ సమావేశానికి మనం తప్పకుండా హాజరు కావాలని ప్రభుత్వానికి మన బలం చూపించాలని మనవి చేస్తూ ఎవరు ఎన్ని చెప్పినా ఈ మీటింగ్ కు వచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో అనుభవైద్యుల సంఘాల సమైక్య డివిజన్ కార్యదర్శి కే భరత్ కుమార్, కే వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు బి ధనుంజయ, జలగం రమేష్ నెక్కొండ మండల కార్యదర్శి ఐలయ్య యాదగిరి సీనియర్ వైద్య సోదరులు సమ్మయ్య మదర్ పాక యాదగిరి కుడికాల సాంబయ్య ఎం వెంకన్న విజయ్ రాములు అశోక్, తదితరులు పాల్గొన్నారు

## న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన బార్ అసోసియేషన్

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తి పై దాడికి నిరసనగా శుక్రవారం రోజు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది .ఇలాంటి దాడులు జరగకుండా ఉండాలంటే వెంటనే కఠినమైన చట్టాలు రూపొందించాలని అదేవిధంగా న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమల్లోకి తీసుకురావాలని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు కోశాధికారి పడమటి మహిపాల్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ జిల్లా రమేష్ రిప్రజెంటేటివ్ అల్లి స్వాతి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ జక్కర్తి శేఖర్ సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి శ్రీనివాస్ వెంకటాచలం ఎస్సార్ బిక్షపతి తడక మోహన్ పాల పరమేష్ జంగయ్య ఎండి ఖయ్యూం దేశ బోయిన శ్రీశైలం మేడి సత్యనారాయణ జ్యోతి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీగా సత్తా చాటుదాం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్**

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**




చౌటుప్పల్ మండలం కేంద్రం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం మండల స్థాయి జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై గల మెత్తె ఎర్రజెండా బిడ్డలను ప్రజలందరూ ఆదరించాలని అన్నారు. డబ్బు సంచులతో మద్యం భాటీలతో పదవుల కోసం పాకులాడే బూర్జువా పార్టీలను వ్యతిరేకించి ప్రజల తో నిరంతరం పనిచేసే సిపిఎం నాయకులను ఆదరించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రజలకు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తా ఉన్నారని అన్నారు.దానికి గ్రామసభ లే సాక్షం అని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను ఆదరించాలని అన్నారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరు కృష్ణారెడ్డి మండల కార్యవర్గ సభ్యులు గంగాదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య నాయకులు చేరిక సంజీవరెడ్డి పల్లె మధు కృష్ణ ఆదిమూలం నందీశ్వర్ చింతల సుదర్శన్ చిన్నబోయిన వెంకటేశం కొండ శ్రీశైలం బోదాసు నరేష్ రత్నం శ్రీకాంత్ గుద్దేటి సుజిత్ చేరిక అలివేలు కంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బయో ఏషియా సదస్సుకు రండి...

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు ఆహ్వానంరాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 25,26 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించనున్న”బయో ఏషియా 2025” సదస్సుకు హాజరు కావాలని కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ రంగాలకు చెందిన ఇన్నోవేటర్స్, పాలసీ మేకర్స్, ఇండస్ట్రీ లీడర్స్ ను ఈ సదస్సు ద్వారా ఒకే వేదికపైకి తీసుకొస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణ లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాల కంటే వేగంగా దూసుకెళ్తున్న తెలంగాణ కు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్,జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మెగా లెదర్ పార్కులు, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలెప్ మెంట్ కార్పోరేషన్ (ఎన్ఐసీడీసీ) జహీరాబాద్ నోడ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రపంచస్థాయిలో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేందుకు దోహదపడే ఓసాకా ఎక్స్ పో 2025 సదస్సులో పాల్గొనేందుకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ అధికారికంగా లేఖను అందజేశారు. బయో ఏషియా సదస్సులో పాల్గొనేందుకు అంగీకరించిన కేంద్ర మంత్రిని మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు.

## వెనిగండ్ల సొసైటీ కి రెగ్యులర్ సీఈఓని నియమించాలి సిపిఎం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:14




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలోని వెనిగండ్ల సహకార సంఘం సొసైటీకి 1సంవత్సర, 6 నెలల నుండి రెగ్యులర్ సీఈఓ లేకపోవడం వల్ల సొసైటీ అక్రమాలకు అవకతవకలకు నిలయంగా మారిందని,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు శుక్రవారం నిడమనూరులో వారు ఒక ప్రకటనలో ఆరోపించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సొసైటీలో సీఈఓ గా పనిచేసిన వ్యక్తులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని వారిని తొలగించి వారి స్థానంలో రెగ్యులర్ సీఈఓ ను నేటికీ నియమించలేదని వారన్నారు, సీఈఓ నియమించాలని పాలకవర్గం మూడుసార్లు సమావేశం నిర్వహించిన నేటికి నియమించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు, సొసైటీలో అక్రమాలు అవినీతి ఆరోపణలు ఉన్న వ్యక్తులను కొనసాగిస్తున్నారని, సొసైటీ ఉద్యోగులు ఇష్ట రాజ్యాంగ ఎవరికి వారే సీఈఓ లుగా వ్యవహరిస్తున్నారని, పాలకవర్గం పట్టించుకోవడంలేదని వారన్నారు, గతంలో అక్రమ ఖాతాలు తెరిచి రైతుల పేర్లతో డబ్బులు కాజేశారని వారన్నారు. రుణమాఫీలో రుణాలు మంజూరులో రైతుల నుండి ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేశారని, అనేక అవినీతి ఆరోపణ ఉన్నప్పటికీ పట్టించుకునే వారే లేరని వారన్నారు, నాలుగో విడత రుణమాఫీ లిస్టు వచ్చి నెల రోజులు అవుతున్న రెగ్యులర్ సీఈఓ లేకపోవడంతో రైతులు సొసైటీ చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, వడ్డీలు కట్టించుకుని తిరిగి రైతులకు రుణాలు రెగ్యులర్ చేయలేదని దీంతో పెట్టుబడుల సమయంలో రైతులు అప్పులు దొరకక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు, రుణమాఫీ అయిన రైతులకు పాస్ బుక్కులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు బోనస్ డబ్బులు జమ చేయలేదని వారు అన్నారు, రెగ్యులర్ సీఈఓ ని నియమించి అవినీతి అక్రమాలపై ఉన్నంత అధికారులు విచారణ చేపట్టి రుణమాఫీ అయిన రైతులకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## తమిళనాడు లో బుల్లెట్ పై తిరుగుతున్నాడని దళితుని రెండు చేతుల నరికివేత

దళిత యువకుని చేతులు నరకడం దుర్మార్గపు చర్యకులోన్మాధులను కఠినంగా శిక్షించాలి10 కోట్ల పరిహారం అందించాలి.

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శియి- పాలడుగు నాగార్జున(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నల్లగొండ జిల్లా: ఫిబ్రవరి:14



తమిళనాడు రాష్ట్రం శివగంగా జిల్లాలో దళిత యువకుడు అయ్యస్వామి బుల్లెట్ బైకును కొనుగోలు చేసి నడుపుతుంటే జీర్ణించుకోలేని అగ్రవర్ణ ఆధిపత్య యువకులు పాశవికంగా ఆ యువకుని రెండు చేతులను నరకడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా దళితులను ఇంకా మనుషులుగా చూడడం లేదని ఈ వివక్షతలను రూపుమాలపాల్సిన పాలకులే పెంచి పోషిస్తున్నారని పాలడగు నాగార్జున వారన్నారు. ఈ దేశంలో మోడీ మతోన్మాదాన్ని తీవ్రంగా పెంచి పోషిస్తున్నాడని మోడి మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత దళితులపై దాడులు తీవ్రమయ్యాయని అన్నారు. మన్మధర్మ శాస్త్రం సూచించిన వర్ణ వ్యవస్థను అమలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఉత్తర భారత దేశంలో దళితులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి అన్నారు. అదేవిధమైన పరంపరను కొనసాగించడానికి దక్షిణ భారతదేశంలో బీజాలు వేస్తున్నారన్నారు. మతపరమైన దాడులపై స్పందించినంత వేగంగా కులోన్మాధ దాడులపై ఈ పాలకులు స్పందించడం లేదన్నారు. బుల్లెట్ బైక్ పై తిరిగి అర్హత ఈ దేశంలో దళితులకు లేదా అన్నారు. భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు దళితులకు వర్తించవా అన్నారు. దళిత యువకుని చేతులు నరికిన ఆధిపత్య వర్గాల యువకులను ఫాస్ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి 45 రోజుల్లో కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు న్యాయవ్యవస్థ త్వరితగతిన శిక్షల విధించకపోవడంతోనే దళితులపై ఆధిపత్య కులాలు మరింత పెట్రేగిపోతున్నాయని వారన్నారు. సమసమానత్వాన్ని నెలకొల్పాల్సిన పాలకులు అసమానత్వలను సృష్టిస్తున్నారని ఆధునిక ప్రజాస్వామ్య సమాజంలో ఈ వివక్షతలు మంచిది కాదన్నారు.

# గుడ్‌న్యూస్.. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ఎప్పటినుంచంటే ?

ఇందిరమ్మ ఇళ్లు ఎప్పుడు మంజూరు చేస్తారా అని లబ్దిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వాళ్లకి మరో గుడ్న్యూస్ అందింది. మార్చి నుంచి ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది



ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసిన అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టును తయారుచేశారు. అలాగే ఇళ్ల గ్రౌండింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుత ఆయా గ్రామాల్లో ప్రీ-గ్రౌండింగ్ సమావేశాల ఏర్పాటుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమవుతోంది మూడు జాబితాలుగా దరఖాస్తులు.. మొత్తానికి ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులు మూడు జాబితాలుగా విభజించారు. సొంతంగా ఇంటి స్థలాలు ఉండి ఇళ్లు లేని వాళ్లని %బా%-1 జాబితాలో చేర్చారు. సొంత స్థలం ఉండి గుడిసె, పూరిపాక, మట్టిమిద్దెలు, రేకుల ఇళ్లు ఉన్నవాళ్లని కూడా ఈ జాబితాలోనే చేర్చారు. సొంత స్థలం లేని వాళ్లని %బా%-2 జాబితాలో చేర్చారు. వీళ్లందరూ కూడా స్థలంతో పాటు ఇళ్లు లేనివారే. సొంత ఇల్లు ఉండి ఇందిరమ్మ ఇంటి కోసం అప్లై చేసుకున్న వాళ్లని %బా%-3లో చేర్చారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన అప్లికేషన్లను కుటుంబ సర్వే, యాప్ సర్వే ఆధారంగా విభజించారు. దీనిప్రకారం చూసుకుంటే %బా%-1లో 21.93 లక్షలు, %బా%-2లో 19.96 లక్షలు, %బా%-3లో 33.87 లక్షల దరఖాస్తులను చేర్చారు. %+ఎవీజ%లో ఇంకా 2.43 లక్షల ఇళ్లను పరిశీలించాల్సి ఉంది. అయితే మొదటి విడతలో ఇప్పటికే 562 గ్రామాల నుంచి 71,482 మందిని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ప్రభుత్వం ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. వీళ్లలో ఎల్ 1 నుంచి 59,807 మంది, ఎల్-2 నుంచి 1,945 మంది, ఎల్-3 నుంచి 5,732 మందిని, కొత్త దరఖాస్తుల నుంచి 3,998 మందిని లబ్ధిదారులుగా సెలెక్ట్ చేశారు.మొదటి విడుతలో చూసుకుంటే సొంత స్థలం ఉన్నవాళ్లకే ఇళ్లను ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఈ క్రమంలోనే ఎల్ నుంచి ఎక్కువగా 59,807 మందిని ఎంపిక చేసింది. ఎల్-2, ఎల్-3 జాబితాలు, కొత్తగా వచ్చిన దరఖాస్తుదారుల నుంచి 11,675 మందిని ఎంపిక చేసింది. మిగతా విడతల్లో ఎల్-1, ఎల్-2లో మిగిలిన వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేయడంలో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎల్-3లో చూసుకుంటే 33.87 లక్షల మంది లబ్ధిదారుల్లో అత్యధిక శాతం ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు కానట్లుగా సర్కార్ గుర్తించినట్లు తెలుస్తోంది



## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 380వ రోజు అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో గుళ్లపల్లి గౌతం - సరిత దంపతుల సహకారంతో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 380వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుళ్లపల్లి గౌతం - సరిత, హంసిని, ప్రజ్వాల్, విజయ లక్ష్మి, వినోద, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు

## ముకుంద జ్యువెల్లర్ నూతన షో రూమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద..

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అంగడిపేటలో ప్రఖ్యాత ఆభరణాల సంస్థ ముకుంద జువెలరీ వారి కొత్త షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే .ఈ సందర్భంగా మాట్లాడుతూ... "ముకుంద జువెలరీ తన నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారులకు విశ్వసనీయ సేవలు అందించి వారి మన్ననలు పొందాలని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లాగౌడ్,బాల మల్లేష్, కాలే గణేష్, పులి మహేష్, కె. జి. విధ్యాధర్ గౌడ్, ముకుంద జువెలరీ యజమాన్యం ఏం.డి. నరసింహారెడ్డి, కృష్ణ, నికిత సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు

వలిగొండ ,ఫిబ్రవరి 14, ప్రజా గొంతుక ప్రతినిధి.




వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో రామన్నపేట ప్రాజెక్టు వర్కట్పల్లి సెక్టార్ నాగారం అంగన్వాడి సెంటర్లలో మహిళలకు అవగాహన కల్పించారు పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తూ లింగ వివక్షత లేకుండా చూడాలని గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి తెలియజేశారు మహిళలకు ఉపయోగపడే టోల్ ఫ్రీ నెంబర్ 181 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి అవగాహన కల్పించారు ఇందులో రెండు నెలల చిన్నారి తన్విక పేరుపైన మొక్కను నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత బృందం జెండర్ స్పెషలిస్ట్ కే భార్గవి పుష్ప అంగన్వాడీ టీచర్స్ అనురాధ రేణుక ఆశ మమత పాల్గొన్నారు




## తిరందాసుభారతమ్మవృత్తిబాధాకరం

ప్రజా గొంతుక ఫిబ్రవరి 15 డివిజన్ ప్రతినిధి సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణానికి చెందిన సిరందాసు భారతమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని పట్టణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి మాకం చంద్రమౌళి అన్నారు. ఖిల్లా బజారుకు చెందిన భారతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమావత్ రమేష్ నాయక్, గండూరు లక్ష్మణ్, బిఎన్ఆర్ బాబా, జానీ బాబా,పొట్ట మధు ,తదితరులు ఉన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం చేసిన మాజీ జడ్పీటిసి పబ్బ మహేష్‌గుప్తా.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 14:

మెదక్ జిల్లా.శివంపేట్ మండల్ భీమ్లా తండా గ్రామ పంచాయతీ లో గుగులోత్ జంకుదేవుల కూతురు రాజేశ్వరి, వివాహానికి, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చేన్ననాయక్,మాజీ సర్పంచ్ కాత్రోత్ లక్ష్మణ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నరేష్ నాయక్,దేవేందర్ నాయక్, సురేష్ నాయక్, సేవాగ్,బాల్య నాయక్ భూగ్య,రాజేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వేణుగోపాల స్వామి జాతర బ్రాహ్మోత్సవాలకు హాజరైన కేయం ప్రతాప్ గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ( జాతర ) బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కె.యం. ప్రతాప్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ...శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాగూర్ రాజేందర్ సింగ్, ఠాకూర్ విజయేందర్ సింగ్, కుత్బుల్లాపూర్ గ్రామవాసులు నార్ల కంటి శ్యాం కుర్మా, కుంట వేణు ముదిరాజ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్, మొహమ్మద్ రషీద్, కోటేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజును కలిసిన మహేష్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

నగరంలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు హనుమకొండ క్యాంప్ ఆఫీస్ లో కేఆర్ నాగరాజు కి మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం శాలువతో మహేష్ ను సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనాధ పిల్లలకు వృద్ధులకు సేవ కార్యక్రమాలు చేయాలని అన్నారు అనంతరం అడుప మహేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాలనుసారంగా పండ్ల పంపిణీ కార్యక్రమం సేవా కార్యక్రమాల చేయడం జరుగుతుందని అన్నారు లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బర్త్డే కేకులు కటింగ్ కాకుండా రక్తదాన శిబిరాలు సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్.ఎస్సీ సెల్ అధ్యక్షుడు పస్తం శంకర్ ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్,ఏకామ్రాచారి.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు



# లింగంధన గ్రామంలో ఎస్సీ వాడలో డ్రైనేజ్‌పనులప్రారంభం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాభివృద్ధికి మరొక ముందడుగు

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మండలం లింగంధన గ్రామంలోని ఎస్సీ వాడలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో డ్రైనేజ్ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు ఈ అభివృద్ధి పనుల ప్రారంభాన్ని హర్షిస్తూ, నిధుల మంజూరుకు ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాంరెడ్డి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తోంది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రైతుబంధు లాంటి పథకాలను కొనసాగిస్తోంది.షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో లింగంధన గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు.మాజీ సర్పంచ్ రాంరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బండెల రాజేందర్ రెడ్డి,గ్రామ కార్యదర్శి శ్రీశైలం,సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి,మండల ఎస్సి సెల్ ప్రెసిడెంట్ భాస్కర్,గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్. బాలయ్య,ఎన్. పురుషోత్తం, కమ్మదనం. నరేందర్ రెడ్డిఎన్. నర్సింలు,ఎన్. యాదయ్య,ఎన్. రాజు,ఎన్. శ్రీశైలం,ఎన్. వినయ్,ఎన్. ఇస్తారి,జి. ప్రశాంత్,ఆర్. సత్యం,ఎన్. ప్రశాంత్ తదితరులు.గ్రామస్థుల ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామస్తులు హర్షిస్తూ, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన కృషిని కొనియాడారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా చేపట్టిన ఈ డ్రైనేజ్ పనులు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ మాస్ మీడియా డైరీ ఆవిష్కరించిన.

రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు..

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-




రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ ఆఫీస్ లో తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మాస్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి వెంకటేశ్వరరావు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ హెల్త్ ఎడ్యుకేషన్ మాస్ మీడియా ఆఫీసర్స్ వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాలను సమాచారాల ర్యాలీలు నిర్వహించడంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో ఆరోగ్య బోధకులు చాలా ముందంజలో ఉండి పనిచేస్తున్నారని వారి సేవలను జిల్లా వైద్యాధికారి కొనియాడారు.అలాగే ఇకముందు కూడా ప్రజ లకు వచ్చే రోగాల పట్ల ప్రజలకు వచ్చే సమస్యలపై అవగాహన కల్పించడంలో ప్రజలను చైతన్యవంతులుగా చేయడంలో ముందుండి పనిచేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. శ్రీనివాసులు.ఎం.సీ హెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పూనమ్ ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాకేష్ డి పి హెచ్ ఎన్ మన్మతమ్మ తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ మాస్ మీడియా ఆఫీసర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జె శ్రీనివాసులు రంగారెడ్డి జిల్లా హెల్త్ కేటర్ రాజేశ్వర్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రవి కుమార్ రెడ్డి, డి.ఎం. ఎం.హెచ్.ఓ.సి.సి సురేష్, హెల్త్ ఎడ్యుకేటర్లు లక్ష్మీ శ్రీవాణి, మనీ,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# వనవాసుల ఆరాధ్యుడు..సంత్ సేవాలాల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /ఉన్న అచ్చంపేట :-




కారణ జన్ములు అనేకులు మన భారతగడ్డపై జన్మించారు. అలాంటి వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరు. సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా నిలిచాడు. ఆయన లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు.10 కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా నేడు మాట్లాడుకోగలుగుతున్నారు.స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. 'సాతీ భవానీ (సప్త మాతృకల)' పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచిమార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవతరించారు. ఆయన బోధనల ద్వారా బంజారాజాతి నడుచుకుంది.1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో భీమా నాయక్, ధర్మిణి భాయి దంపతులకు జన్మించాడు. చిన్నతనం నుంచే ఆయనలో సేవాగుణం ఉండేది. ఆవులు కాయడానికి వెళ్ళేటప్పుడు తల్లి కట్టియిచ్చిన సద్దిని తాను తినకుండా ఆకలితో ఉన్నవాళ్లకు పెట్టేసేవాడు. తాను బంకమట్టితో రొట్టెలు చేసుకొని తినేవాడు. ఈ వింత ప్రవర్తన తల్లిదండ్రులకు, తండాలోని జనాలకు ఆశ్చర్యం కలిగించేది. జాతర్ల సమయంలో జంతుబలిని ఒప్పుకునేవాడు కాదు. 'ఒకవేళ అమ్మవారికి బలి ఇష్టమైతే నేనే బలై పోతాను' అని సేవాలాల్ అమ్మవారి కాళ్ల దగ్గర తన తలను ఉంచుతాడు. 'నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇవ్వమ'ని ప్రార్థిస్తాడు. అమ్మవారు కరుణిస్తుంది. 'నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు. అతని నాయకత్వంలో ప్రయాణించండి' అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి జగదాంబ మాతనే తన గురువుగా స్వీకరించాడు. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం , ధూమపానం శాపమని హితవు పలికాడు. ఒకప్పుడు హైదరాబాదులో మశూచి వ్యాధి ప్రబలింది. అయితే, సంత్ సేవాలాల్ మహారాజ్ ఉన్న బంజారా హిల్స్ ప్రాంతానికి మాత్రం ఆ వ్యాధి సోకలేదు. ఆయన మహిమను గుర్తించిన రాజు.. సేవాలాల్ ఆశీస్సులతో ఆ వ్యాధిని నిర్మూలించాడని చరిత్ర తెలుపుతోంది. ఆచరణ శీలి-ఆదర్శంసామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్. మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పినవాడు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలి. మహారాష్ట్రలోని పౌరాగఢ్ లో తుది శ్వాస విడిచారు. ఆయన జయంతి, వర్ధంతులను ఏటా అక్కడ ఘనంగా నిర్వహిస్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది.గిరిజనుల గొప్పతనంలంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది.కాట్రావత్ తుకారాం నాయక్ బాణాల గ్రామం,బల్మూర్ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా

# వటువర్లపల్లి గ్రామ పునరావాసానికై ప్రణాళిక,అభివృద్ధి చర్యలు వటవర్లపల్లి గ్రామ పునరావాసాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలిజిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి అచ్చంపేట :-



అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా నుండి వటవర్లపల్లి గ్రామం తరలింపుపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ సమీక్ష సమావేశాన్ని వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు.నల్లమల్ల ప్రాంతంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వుప్రాంతాల్లోని వటువర్లపల్లి గ్రామ తరలింపు ప్రక్రియకు ఎలాంటి ఒత్తిడి లేకుండా గ్రామ సభలో తీర్మానించి, సుముఖతం వ్యక్తం చేసిన 671 కుటుంబాల పునరావాసాన్ని నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన అదనపు కలెక్టర్లు అమరేందర్,దేవ సహాయం, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ తో కలిసి అమ్రాబాద్ కోర్ ఏరియాలో నివసించే వటువర్లపల్లి గ్రామవాసుల కోసం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతం నుంచి స్వచ్ఛందంగా తరలి వెళ్లేందుకు ముందుకొచ్చి ప్రతిపాదించిన వట్టువర్లపల్లి గ్రామ పునరావాసం గ్రామసభ,జిల్లాస్థాయి కమిటీ సమావేశాల్లో ప్రజల స్వచ్ఛందంగా తమ సమ్మతిని తెలియజేశారని వివరించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వటవర్లపల్లి గ్రామంలో 671 కుటుంబాలను గుర్తించగా.. అందులో 311 కుటుంబాలు రూ.15 లక్షల పరిహారం తీసుకోనున్నట్లు వారు గ్రామసభలో వెల్లడించారని, మిగిలిన 360 కుటుంబాలకు బాకారం సమీపంలో ఒక్కో కుటుంబానికి 220 గజాల ఇంటి నిర్మాణానికి స్థల కేటాయింపుతో పాటు వ్యవసాయ జీవనోపాధికి ప్రతి కుటుంబానికి 2 ఎకరాల వ్యవసాయ భూమిని ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇంటి స్థలం కోసం కేటాయించిన ప్రాంత అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పునరావాసం కోసం కేటాయించిన ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం, తాగునీరు,విద్యుత్ సౌకర్యం, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.అడవిలో ప్రజల సంచారాన్ని తగ్గించేందుకు టైగర్ రిజర్వ్ ప్రాంతానికి ముప్పుగా మారకుండా పునరావాసం చేపట్టినట్లు,రక్షిత అటవీ ప్రాంతాలు,పులుల ఆవాసాలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. అడవుల్లో జనసంచారం, పెంపుడు జంతువుల ద్వారా తలెత్తే సమస్యలను తగ్గించటమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వటవర్లపల్లి గ్రామంలోని రెవిన్యూ భూమిని, ఆస్తుల వివరాలను లెక్కించాలని అధికారులను ఆదేశించారు. వటవర్లపల్లి గ్రామంలోని పునరావాసం కొరకు నుండి 773 దరఖాస్తులు వచ్చాయని వివిధ కారణాలతో 102 కుటుంబాలను అనర్హులుగా గుర్తించినట్లు, 671 కుటుంబాలను అర్హులుగా గుర్తించినట్లు, 311 కుటుంబాలు రూ.15 లక్షల పరిహారం తీసుకోవాలని నిర్ణయించగా. మిగిలిన 360 కుటుంబాలకు బాచారం సమీపంలో అటవీ భూమిని పునరావాసం కొరకు సిద్ధం చేసినట్లు, ప్రతి కుటుంబానికి 220 గజాల ఇంటి స్థలంతో పాటు 2 ఎకరాల వ్యవసాయ భూమిని కేటాయించనున్నట్లు వివరించారు.అంతకన్నా ముందు వటువర్లపల్లి వాసులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు పనులపై గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసి పునరావాసనికి తరలి వెళ్లేందుకు అంగీకరించారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులకు వారి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి సిఐ రాజేష్ కి శుభాకాంక్షలు తెలిపిన కలికోట శంకర్

ప్రజా గొంతుక కూకట్ పల్లి

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా రాజేష్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ రాజేష్,బాలాజీ నగర్ సెక్టార్ ఎస్ఐ లుగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరావు లకు కూకట్‌పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కలికోట శంకర్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్‌పుత్ కలిసి పూల బోకే అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో కూకట్‌పల్లి యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వరూప గౌడ్, బండి సుధ, ఎండీ అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, పండు ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎండీ. జంగీర్, బాలాజీనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుల్తాన్, అంజి రెడ్డి, శంకర నాయక్, బాలయ్య,వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ    డిజిటల్ పత్రిక






# చిన్న కొండూరు పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

స్వపరి పాలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల చిన్న కొండూరు లో బాల బాలికలు అధికారులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలు పోసించారు. కలెక్టర్ గా జి వరలక్ష్మి డిఈవో గా వరుణ్ కుమార్ విద్యా శాఖ మంత్రిగా మనోజ్ కుమార్ ఎంఆర్వో గా చైత్ర ఎంఈవో దత్తాత్రేయ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె శిరీష సహ ఉపాధ్యాయులు ఎ క్రాంతి కె విజయ లక్ష్మి ఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కులసర్వే ప్రజెంటేషన్ లో కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనన ఆర్థిక విద్య ఉపాధి మరియు కుల గణనా సర్వే లో భాగంగా గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రి వర్గం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీ లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేషన్ చైర్మన్ల తో కలిసి పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి.

# ఈటెల రాజేందర్ ను ఆహ్వానించిన తెలంగాణ కార్మిక సమైక్య సభ్యులు బిపది డిమాండ్ లతో భారీ బహిరంగ సభ బిముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆహ్వానించిన కార్మిక నేతలు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 14 ఫిబ్రవరి 2025



తెలంగాణ కార్మిక సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోట రామన్న ఆధ్వర్యంలో కార్మికులు అన్ని రంగాల్లో పనిచేసే ముఖ్యంగాషాపింగ్ మాల్, క్రషర్ మిల్లర్, ఇంట్లో పని చేయువారు, తోపుడు బండ్లవారు ,అడ్డ కూలీలు అన్ని రకాల అన్ని రంగాల్లో సినిమా హాస్పటల్లో పనిచేసే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భారీ స్థాయిలో ఇంద్ర పార్క్ లో ఫిబ్రవరి 27వ తేదీనజరిగే సింహసింహ గర్జన లో పాల్గొని మాకు మద్దతు ప్రకటించాలని కోరుతూ తెలంగాణ కార్మిక సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కాలకోటి రామన్న మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చెడగాని సంజీవ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎన్ లచ్చన్న గ్రేటర్ హైదరాబాద్ కార్మిక సమైక్య అధ్యక్షులు కన్న కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# బాధిత కుటుంబాలకు.... యశ్వ ఫౌండేషన్ అండగా ఉంటుంది

యశ్వ ఫౌండేషన్ వ్యవస్థాపకులు. పల్నాటి నరేష్ నేత
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో యశ్వ ఫౌండేషన్ పల్నాటి నరేష్ నేత ఆధ్వర్యంలో.... పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన దారా వెంకటమ్మ, ఇటీవల తన భర్త అనారోగ్య కారణం వల్ల మరణించిన సంగతి తెలిసిందే. ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులు ఉన్నాయని. యశ్వ ఫౌండేషన్ అధినేతకు సమాచారం అందజేసిన వెంటనే 2500 రూపాయలు చేతి ఖర్చులకోసం మరియు 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.... ఫౌండేషన్ సభ్యులు... వెంకటేష్ యాదవ్, కె శ్రీకాంత్, శ్రీశైలం, శివ, నందు, శ్రీకాంత్, పాల్గొన్నారు

# ఎల్లమ్మ ఆట ఆడుతున్న సందర్భంగా.... కళాకారులకు విరాళం ప్రేమ్ కుమార్ గౌడ్

కొండారెడ్డిపల్లి గ్రామంలో నేటి నుండి ఎల్లమ్మ ఆట ప్రారంభ
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):



కొండారెడ్డి పల్లి గ్రామంలో ఎల్లమ్మ ఆట గురువారం నుండి ప్రారంభం అయింది కళాకారులకు అండగా ఎల్లప్పుడూ ఉంటూ... ప్రేమ్ కుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు 6000 రూపాయలు విరాళంగా నేడు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో... ఉదయ్ గౌడ్, ఊరడి శ్రీనివాస్, పోలే పోగు రాములు, రామస్వామి, జంగయ్య, ఎల్లమయ్య, రామయ్య, అరవింద్, ప్రజాపతి, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు

# గుడుంబా స్తావారాలపై దాడులు ఇద్దరి పైన కేసు నమోదు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని మహబూబ్ నాయక్ తండాలో పక్క సమాచారం మేరకు గుడుంబా స్తావరాలపై దాడులు నిర్వహించారు అందులో భూక్య సరోజ ఇంటి దగ్గర దాదాపుగా 1000 లీటర్ల పానకం మరియు 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని పానకము ధ్వంసం చేశారు అదేవిధంగా భూక్య వాలి , 500 లీటర్ల పానకం ధ్వంసం చేసి పది లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ఇద్దరి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు



# సీనియర్ నేతను పరామర్శించిన కేఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ సీనియర్ నేత కీసర యాదిరెడ్డి అనారోగ్యంతో కొంత కాలంగా బాధపడుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గ పర్యటనలో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి... మీర్పేట్ స్వగృహంలో యాదిరెడ్డిని పరామర్శించారు.పక్షవాతం నుంచి మెల్లగా కోలుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు కిచ్చెన్నకు తెలిపారు.ఆయుర్వేదం సహా ఇతర మార్గాలను అన్వేషించాలని... తనకు తెలిసిన ప్రముఖ డాక్టర్లతో లక్ష్మారెడ్డి ఫోన్లో మాట్లాడారు.సీనియర్ నాయకులు యాదిరెడ్డి త్వరగా కోలుకుని... ప్రజాజీవితంలోకి రావాలని కేఎల్ఆర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్, బడంగ్ పేట కార్పొరేషన్ నాయకులు పాల్గొన్నారు.

# పకడ్బందిగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు.

నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 14 :

త్వరలో జరగబోయే శాసనమండలి ఎన్నికలను పకడ్బందిగా నిర్వహించాలని నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న పోలింగ్ బూత్ ల భవనాలను తహసీల్దార్ కమలాద్రితో కలిసి శుక్రవారం శివ్వంపేట ఉన్నత పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశానుసారం నిష్పక్షపాతంగా వ్యవహారించాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో మండల గిర్ధవర్ కిషన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా ట్రాక్టర్ సీజ్ కేసు నమోదు


ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయి రెడ్డి పల్లి లో పెట్రోలింగ్ చేస్తుండగా ప్రభుత్వం నిషేధించిన ఇసుకను కల్లెడ గ్రామానికి చెందిన దాసరి సారయ్య ట్రాక్టర్ డ్రైవర్ పనిచేస్తూ లేబర్తి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తుండగా పట్టుకొని ట్రాక్టర్ సీజ్ చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేసి కోర్టులో సబ్మిట్ చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

# చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండలం చేపూరు గ్రామానికి చెందిన మారుపాక మహేందర్- శోభ దంపతుల కుమార్తెలు కుమారుడు భార్గవి, అరవింద్,భవ్యశ్రీ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం శుక్రవారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ మహోత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై భార్గవి,అరవింద్,భవ్యశ్రీ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు వేముల యాదయ్య, మేకల నాగిరెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకుడు మారుపాక నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ రంగంతో పాటు విద్యార్థి దశ నుండి ఉద్యమస్ఫూర్తి కలిగిన కార్యకర్తగా నాయకునిగా ఎదిగానని ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారానికి ముందుండి పోరాడుతానని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో 32 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి ఉపాధ్యాయుల సమస్యలను దగ్గర నుండి చూడడం జరిగిందన్నారు. తాను గెలిచిన వెంటనే ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేయిస్తానని ,ఈ- కుబేర్ వ్యవస్థను రద్దుచేసి ట్రెజరీ డిపార్ట్మెంట్ ద్వారా బిల్లులు మంజూరు చేయడంతో పాటు పాత విధానాన్ని పునరుద్ధరిస్తారని హామీ ఇచ్చారు. అన్ని జిల్లాలలో 90% ఖాళీగా ఉన్న డీఈవో, డి ఐ ఈ ఓ పోస్టులను ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ద్వారా భక్తి చేపిస్తానని, మధ్యాహ్న భోజన పథకంలో జరిగే లోపాలను సరిదిద్దేల ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా సెక్రెటరీ నాగేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ ,కళాశాల ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్ , ఉయ్యాల నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి , జె,వెంకట్ రెడ్డి ,సంతోషి, రవళి, శైలజ, డార్కస్ ,నాగేశ్వరరావు, మల్సూర్,ఆవుల అంజయ్య, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

# సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని వారికి మేము ఉన్నాం అనే భరోసా కలిగించాలి జిల్లా ఎస్పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)





శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో నూతనంగా నియామకం అయిన పోలీస్ సిబ్బంది యొక్క మొదటి బ్యాచ్ శిక్షణ ముగింపు కార్యక్రమంనికి జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్థనలు/ ఫిర్యాదులు/ సమాచారం/ సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి వారికి మేము ఉన్నాం అనే భరోసా కలిగించాలని అన్నారు. ప్రతి పౌరుడికి సమాన్యాయం జరిగేటట్లు చూడాలి అని అన్నారు. ప్రజలకు సత్వరన్యాయం జరిగడానికి సాంకేతిక వనరులను వినియోగించుకోవాలని అన్నారు. విదులలో మంచి ప్రతిభ కనబరిచి ప్రజల మన్ననలను పొందలన్నారు. ఆదేవిదంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవారుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సూధన్ గౌడ్,అనిల్ %జజుచీూ% మరియు లక్ష్మీకాంత్ ఫాయాజ్ అలీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ రక్షణలో అమర జవాన్ ల త్యాగం మరువలేనిది

ఎస్ఐ వాసా ప్రవీణ్ కుమార్తెలంగాణ ఎక్స్ సెంట్రల్ ఆర్మ్ డ్ ఫోర్స్ పర్సనల్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసవి యూత్ క్లబ్ ల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:







దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగం మరువలేనిదని, వారి సేవలు వెలకట్టలేనివని సూర్యాపేట పట్టణ ఎస్ఐ వాసా ప్రవీణ్ కుమార్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి తెలంగాణ ఎక్స్ సెంట్రల్ ఆర్మ్ డ్ ఫోర్స్ పర్సనల్ వెల్ఫేర్ అసోసియేషన్, వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వీర జవాన్ల సంస్మరణార్థం కొవ్వొత్తులతో నిర్వహించిన శాంతి ర్యాలీని ఆయన ప్రారంభించారు.అనంతరం కల్నల్ సంతోష్ బాబు విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2019 ఫిబ్రవరి 14న జమ్ము కశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై ఉగ్రవాదులు భీకర దాడికి తెగబడ్డారని అన్నారు. ఈ ఘటనలో 40 మంది జవానులు అమరులయ్యారని అన్నారు.వీరమరణం పొందిన అమర జవాన్ల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎల్ఎన్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ జెపి యాదయ్య, జనరల్ సెక్రెటరీ పి.చంద్రయ్య, మాజీ సైనికులు సిహెచ్. జయరాజ్, షేక్ అబ్దుల్ ఖాదర్, ఏ. నాగయ్య, ఏఎస్ఐ వి.ముత్తయ్య, కె.వీరస్వామి, కె.జానయ్య, ఎమ్ఎల్ఎన్ రెడ్డి, ఇమ్మడి సోమయ్య, డి.నాగులు, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు వెంపటి రవితేజ,యమా సంతోష్, పబ్బతి వేణుమాధవ్, బికుమల కృష్ణ, గుమ్మడవెల్లి శ్యామ్, మైలవరపు సతీష్, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటించిన రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్

కేంద్రం నుండి వివిధ పథకాల ద్వారా వస్తున్న నిధుల వివరాలను కోరుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అంబోజి శ్రీనివాస్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)





రంగారెడ్డి జిల్లా దిశా కమిటీ మెంబర్ అంబోజి శ్రీనివాస్ ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి మరియు బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డితో కలిసి 2018 వ సంవత్సరం నుండి జనవరి 31 2025 సంవత్సరం వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అమృత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛభారత్ మరియు స్మార్ట్ సిటీ మిషన్స్ ద్వారా విడుదలైనటువంటి నిధుల, పూర్తయిన పనులను మరియు మిగిలిపోయిన పనుల వివరాలను కోరుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబోజి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ లు మున్సిపాలిటీలు మరియు గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లావ్యాప్తంగా అమలు అయ్యే విధంగా దిశా కమిటీ చైర్మన్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఈ మేరకు జిల్లా దిశా కమిటీ మెంబర్ గా ముందుగా మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, జిహెచ్ఎంసి డివిజన్ లలో పర్యటిస్తున్నామని అందులో భాగంగా ఈరోజు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పర్యటించామని తెలిపారు.

# సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర ను పాఠ్యాంశంగా చేర్చాలి

టీఎస్ టీటీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్ నాయక్
ప్రజా గొంతుక ఫిబ్రవరి 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో పూసుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర ను పాఠ్యాంశంగా చేర్చాలని,సేవలాల్ మహారాజ్ జీవిత చరిత్రను అందరికీ తెలియజేయాలని ఉద్దేశంతో శుక్రవారం నాడు సేవాలాల్ ఉద్యోగసేన రాష్ట్ర కన్వీనర్ టీఎస్టిటిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్ నాయక్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థుల కు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.మొదటి బహుమతి డి ఉదయ చంద్రిక,రెండవ బహుమతి బి బాలాజీ లకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం శ్రీదేవి,సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ,బిచ్చ,ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి,రమేష్ పిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థుల సూచించారు.శుక్రవారం హవేలీ ఘనపూర్ మండలంలోని బురుగుపల్లి గ్రామంలో ఉన్న జడ్పీ హైస్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలోని తరగతి గదులను వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు గణితం, సైన్సు, ఇంగ్లీషు పాఠాలు బోధించి అందులో వారి సందేహాలను నివృత్తి చేశారు.తరగతి గదిలో విద్యార్థులను ఎక్కాలు ,ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించారు. పదో తరగతి విద్యార్థులు రివిజన్ చేశారా...? అని అడిగారు.పరీక్షలకు వెళ్లేముందు మూడు నాలుగు సార్లు రివిజన్ చేయాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చదువులో వెనక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలో(%ూ.ా.=.ౌ%) నిష్ణార్థులు కావాలన్నారు.విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో పాసై పాఠశాలకు తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. సబ్జెక్టులలో ఎలాంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులతో నివృత్తి చేసుకోవాలన్నారు. టీవీ ,ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి పరీక్షల సమయంలో దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో విద్యార్థులందరూ జాయిన్ కావాలని విద్యార్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లల పరీక్షల కాలంలో వారికి సహకరించాలన్నారు. బూరుగుపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉత్తమంగా చదువుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# సీఆర్పీఎఫ్ జవాన్లకు ఘన నివాళి.

సాఫ్ట్వేర్ ఉద్యోగి పి.సార్వాని ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



2019 ఫిబ్రవరి 14న జమ్ము కాశ్మీర్ లోని పుల్వామా జిల్లాలో జరిగిన దాడిలో వీర మరణం పొందిన సిఆర్పిఎఫ్ జవాన్లకు సాఫ్ట్వేర్ ఉద్యోగి పి.సార్వాని నివాళులర్పించడం జరిగింది.

# తమిళనాడు లో బుల్లెట్ పై తిరుగుతున్నాడని దళితుని రెండు చేతుల నరికి వేసిన ఉన్మాదులు

దళిత యువకుని చేతులు నరకడం దుర్మార్గపు చర్య కుల ఉన్మాదులను కఠిన శిక్షించాలి చిలకనగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు,ఉప్పల్ కుల వివక్ష పోరాట సమితి ఇంచార్జ్,డాక్టర్ అల్లిబిల్లి మహేందర్(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) ఉప్పల్ నియోజకవర్గం : ఫిబ్రవరి:14



తమిళనాడు రాష్ట్రం శివగంగా జిల్లాలో దళిత యువకుడు అయ్యస్వామి బుల్లెట్ బైకును కొనుగోలు చేసి నడుపుతుంటే జీర్ణించుకోలేని అగ్రవర్ణ ఆధిపత్య యువకులు కనీసం కనికరం లేకుండా యువకుని రెండు చేతులను నరకడాన్ని కుల వివక్ష వ్యతిరేక ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి తీవ్రంగా ఖండిస్తుందని చిలకనగర్ మాల సంఘం అధ్యక్షులు డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ అన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా దళితుల పట్ల వివక్షతన రూపుమాలపాల్సిన పాలకులే పెంచి పోషిస్తున్నారు.ఉత్తర భారత దేశంలో దళితులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి అన్నారు. అదేవిధమైన పరంపరను కొనసాగించడానికి దక్షిణ భారతదేశంలో బీజాలు వేస్తున్నారన్నారు. మతపరమైన దాడులపై స్పందించినంత వేగంగా కులోన్మాధ దాడులపై ఈ పాలకులు స్పందించడం లేదన్నారు.బుల్లెట్ బైక్ పై తిరిగి అర్హత ఈ దేశంలో దళితులకు లేదా అన్నారు.భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులు దళితులకు వర్తించవా అన్నారు.దళిత యువకుని చేతులు నరికిన ఆధిపత్య వర్గాల యువకులను ఫాస్ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి 45 రోజుల్లో కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు న్యాయవ్యవస్థ త్వరితగతిన శిక్షల విధించకపోవడంతోనే దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు

# గాంధీభవన్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

జక్కిడి శివచరణ్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:14



గాంధీభవన్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డిప్రమాణ స్వీకార మహోత్సవముకి నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి గాంధీభవన్ లో మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరేకంటి సైదులు మాదిగ, కమతం జగదీశ్వర్ రెడ్డి ,గుర్రం అమరేందర్ రెడ్డి , హరినాయక్, ఐతగోని మధు, అలుగుబెల్లి సందీప్ రెడ్డి ,గుండెబోయిన వేణు గౌడ్,బొమ్ము సాయి, రేపాకుల సాయికుమార్, షరీపుద్దీన్, గణేష్ నాయక్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రి పనులను పరిశీలించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ (అలీ సాబ్ గూడా) లో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రిని షాద్‌నగర్ గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు.అసుపత్రిలో నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.ప్రత్యేకంగా డయాలసిస్ సెంటర్ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.డాక్టర్లు, సిబ్బందితో సమావేశమై రాబోయే 4-5 నెలల్లో ఆసుపత్రిని పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు.మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి,బాలరాజ్ గౌడ్,లింగారెడ్డిగూడ అశోక్, రమేష్ గౌడ్, సురేష్ గౌడ్, మల్లేష్ యాదవ్, శ్రీధర్ గౌడ్,ఫకీర్ భాష, లక్ష్మీకాంత్ రెడ్డి, మంగలి మల్లేష్, షాబాద్ శంకరయ్యారాయికల్ శ్రీనివాస్, ముబారక్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, శేఖర్, కిట్టు తదితరులు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి త్వరితగతిన పూర్తవ్వాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హితవు పలికారు.

# పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



మెదక్ రామాయంపేట మున్సిపాలిటీ మరియు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించినారు.ఆయా శాఖలకు సంబంధించిన వివిధ దశలలో ఉన్న పనులను వాటి పురోగతిని సమీక్షించి సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తేవాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ రామాయంపేట కమిషనర్ పంచాయతీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తండా ప్రజల సంక్షేమమే నా లక్ష్యం

అల్లికోల్ తండా అభివృద్ధే నా ధ్యేయం మాజీ సర్పంచ్ కేతావత్ రాజు

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



శంషాబాద్ మండలంలో అల్లికోల్ తండా ప్రజల సంక్షేమమే నా లక్ష్యం అని మాజీ సర్పంచ్ కేతావత్ రాజు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటాను అని ఆయన పేర్కొన్నారు.అల్లికోల్ తండా నుండి మదనపల్లి వరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూపాయలు 2.60 కోట్లు నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడడంతో పాటు, గ్రామ అభివృద్ధికి మరింత ఊతం ఇస్తుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రేణుక రాజు మాట్లాడుతూ, తండావాసుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మరిన్ని మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖలకు కేతావత్ రాజు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు:జూకల్ ఎంపీటీసీ బుక్కు ప్రవీణ్,ఉపసర్పంచ్ కేమన్య,రాంబాబు, పరమేష్, గణేష్, జె. హేమ్లు, జె. పాండు, మాజీ సర్పంచ్ జె. ఊమ్లా, మాజీ ఎంపీటీసీ హరి,వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు,అల్లికోల్ తండా అభివృద్ధికి మరిన్ని పథకాలు తీసుకురావడానికి కృషి చేస్తానని కేతావత్ రాజు హామీ ఇచ్చారు.

# ఘనంగా విశ్వేశ్వర స్వామి చిన్న రథోత్సవం.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం 86వ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జమ్మికుంట పురవీధుల మీదుగా స్వామివారి చిన్న రథోత్సవం కోలాటాలు తపస్వి డాన్స్ అకాడమీ శ్వేతా, హుజురాబాద్ మరియు భవాని భజన మండలి కోలాటాలు మరియు కూచిపూడి భరతనాట్యలతో భక్తులను మంత్ర ముగ్దలను చేసింది భక్తి పాటల తో చిన్న పిల్లలు వేష దారణాల తో పట్టణ పురవీధుల మీదుగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి చిన్న రథోత్సవాన్ని ఘనం గా నిర్వహించారుఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రక్షాళన చేయాలి

సచివాలయంలో పర్యావరణ మంత్రికి జేయన్టీయుహెచ్ జేఏసీ వినతిపత్రం

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



తెలంగాణ పర్యావరణ,అటవీ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రక్షాళన చేయాలని జేయన్టీయుహెచ్ జేఏసీ తరపున,జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి,సలహాదారులు.ఎలగొండ రాజయ్య కలిసి మంత్రి కి తెలంగాణ సచివాలయంలో వినతి పత్రం అందజేశారు.తదుపరి ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ సంస్థలో ఉన్న కీలక సమస్యలను క్షుణ్ణంగా మంత్రివర్యులకు వివరించారు.ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన సంస్థలో ఇప్పటికి ఆంధ్ర ఉద్యోగుల ఆధిపత్యం కొనసాగుతుందన్నారు.ఏడేళ్ళుగా ప్రాజెక్టులకు శాస్త్రీయ సలహా కమిటీ లేదని తెలిపారు.గత ప్రభుత్వ హయంలో కీలక స్థానాలలో ఉన్నోళ్ళు రిటైర్ అయ్యాక అవే పోస్టుల్లో ఉండి లక్షల్లో జీతాలు ప్రమోషన్లో పొందుతూ ఆసంస్థను రిటైర్మెంట్ ఉద్యోగులకు జల్సా ప్రదేశంగా మార్చారన్నారు.సంస్థ వెబ్సైటును ఎప్పటికప్పుడు అప్డేట్ చెయ్యడం లేదని తెలిపారు.సంస్థలో జరిగే అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన పై అధికారుల నుంచి వచ్చిన సిఫార్సులను సైతం లెక్క చేయడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఉద్యోగులకు సంబంధించి నోటిఫికెషన్స్ వెయ్యడం,దరఖాస్తు దారులకు ఎలాంటి సమాచారం లేకుండా రద్దు చేసి దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులను ప్రాంతీయ బేదంతో మానసిక క్షోభకు గురిచేస్తున్నారని మంత్రివర్యులకు విపులంగా వివరించి స్వయంగా పర్యటించి ప్రత్యేక దృష్టి పెడితే పూర్తి స్థాయిలో సమస్యలన్నీ సమూలంగా పరిష్కారమవుతాయని విన్నవించారు.ఈ.పి.టి.ఆర్.ఐ సంస్థ సంబంధిత మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ సానుకూలంగా స్పందించి అతిత్వరలో తానే స్వయంగా పర్యటించి మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతి అంశాన్ని ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి,సలహాదారులు ఎలగొండ రాజయ్య, డాక్టర్ శ్రీకాంత్ పటేల్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు పి.సుకుమార్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పాత్రికేయుడినీ పరామర్శించిన ఐఎంఏ డాక్టర్ల బృందం....

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కే సురంజన్, జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాధాకృష్ణ మాతృమూర్తి ఇటీవల మృతి చెందాయి విషయం తెలుసుకున్న ఐఎంఏ డాక్టర్ల బృందం వారి స్వగ్రామానికి వెళ్లి రాధాకృష్ణ మాతృమూర్తి చిత్రపటానికి ఘన నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆమె మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని భగవంతుడా కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత వేణుగోపాల్ విలాసాగర్ గ్రామం మాజీ ఉపసర్పంచ్ అశోక్ కుమార్ గౌడ్, గణేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా శనగాని రాంబాబు పుట్టినరోజు వేడుకలు


ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




జిల్లా కేంద్రంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన అభిమానులు. సూర్యాపేటలో ఆలేటి అనాధాశ్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్ (లాలు) నాయక్ ఆధ్వర్యంలో అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిడమర్తి ఉపేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పటల్లో పండ్లు పంపిణీ చేసి పలు వార్డులలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, గంగాధర్, కృష్ణ, వీరబాబు, రవి, అక్తర్, అక్కినపల్లి సైదులు, వెంకన్న, మాస్, సైదులు, ప్రవీణ్, బానోతు జోత్య నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలి

భోగే పద్మ హైదరాబాద్ ఫిబ్రవరి 14 ప్రజా గొంతుక.ప్రతినిధి .



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలని ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భోగే పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుండడం స్వాగతిస్తున్నామని అలాగే ఉద్యమకారులకు కూడా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి న్యాయం చేయాలని అన్నారు

# ప్రమాణ స్వీకారానికి.... పెద్దఎత్తున బయలుదేరిన మహేశ్వరం యువనాయకులు


తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రమాణస్వీకారానికి.... భారీగా తరలిన వచ్చిన మహేశ్వరం నాయకులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రం నుండిఈరోజు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులుగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మరియు బృందం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్, రాఘవేందర్, సుధాకర్,నాగేందర్ నాయక్, రవీందర్ నాయక్,వెంకటేష్ , శ్రీశైలం శ్రీను, షరీఫ్ మరియు ఎన్ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు

# రైతు భరోసా కోతలు

ప్రభుత్వం మరో మోసం సర్కార్ పై రైతుల ఆగ్రహం ఉన్నభూమి కంటే తక్కువ పడ్తున్న పైసలు.వ్యవసాయ అధికారుల చుట్టూ రైతులు పరుగులుమండల అధికారులకు కూడా ఎలాంటి సమాచారం లేదంట వ్యవసాయ కమిషనర్ నుండే సమాచారం లేదన్న వ్యవసాయ అధికారి.కామారెడ్డి ప్రజాగొంతుక వెబ్ న్యూస్




కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం కేంద్రంలోని చాలా గ్రామాలలో రైతులకు రైతు భరోసా లో కోతలు. మద్దికుంట గ్రామం లో. నర్సవ్వ అనే మహిళకు. 2.27.గుంటల భూమి ఉన్నది కానీ 1.ఎకరం 17.గుంటలకు. డబ్బులు పడ్డాయి ఏ.కోస్తునన్నారు ఈ విషయం పై మండల వ్యవసాయ.అధికారులను సమాచారం అడగ మాకు కూడా ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.భూమి ఉన్నది అని కంటే తక్కువ పైసలు పడుతున్నాయి. సమాచారం. ఏమిటీ అని అధికారులను అడిగితే. తమకు పై నుండి ఎలాంటి సమాచారం లేదని తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని రైతులు సర్కార్ పై కన్నెర్ర చేస్తున్నారు.

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి





నూతనంగా ఎన్నికైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ని గాంధీభవన్ లో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కోరే రాజేష్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోర్కటి నవీన్ కుమార్ ,పోడేటి వినోద్ , కొలుగూరి కరుణాకర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం..

### ముఖ్య అతిథిలుగా పాల్గొన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్నూరి నరేందర్ రెడ్డి,జువ్వాడి నర్సింగరావు,జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల పట్టణ జివిస్ గార్డెన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్నూరి నరేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు ఈసందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన పది నెలల లోపే 56 వేల ఉద్యోగాలను కల్పించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉందని ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు రావడం సంతోషమన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల లోపు కరీంనగర్లో ఇంజనీరింగ్ కాలేజ్ లా కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని రాబోయే నెల రోజుల్లోపు ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డి ఏ లను విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ప్రతిపక్షాలు నరేందర్ రెడ్డి పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టే విధంగా కృషి చేయాలన్నారు గత 24 సంవత్సరాలుగా 12,000 మంది పండిత ఉద్యోగులు ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రమోషన్లు కల్పించిందన్నారు గతంలో కరీంనగర్లో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కోచింగ్ కు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఉచిత సౌకర్యం ద్వారా కామారెడ్డి నిర్మల్ నుండి ఎంతోమంది మహిళలు వచ్చి ఉచిత కోచింగ్ లో సద్వినియోగం చేసుకున్నారన్నారు త్వరలోనే ప్రైవేటు పాఠశాలలకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల అయ్యేవిధంగా కృషి చేస్తానన్నారు తాను ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన వెంటనే లైబ్రరీలో డిజిటల్ విధానాన్ని అమలుపరుస్తూ మధ్యన భోజనాన్ని ఏర్పాటు చేస్తానన్నారు అంతేకాకుండా మహిళలకు యువకులకు వేరువేరుగా గదులు ఏర్పాటు చేస్తామన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రభుత్వం కాబట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని కావున రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గానికి అధికమైన నిధులు మంజూరు చేయించుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు కావున ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు గత ఉమ్మడి రాష్ట్రంలో ఆల్ ఫోర్స్ కళాశాల వల్ల తెలంగాణలో నారాయణ చైతన్య లాంటి కళాశాలలో రాకుండా నరేందర్ రెడ్డి అడ్డుకట్ట వేశారన్నారు నరేందర్ రెడ్డి పై సోషల్ మీడియాలో వస్తున్న కథనాలపై కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ సరైన సమాధానం చెప్పాలన్నారు అనంతరం జువ్వాది కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 9వేల పట్టబద్రుల ఓట్లు ఉన్నాయని కావున కాంగ్రెస్ పార్టీ నేతలు ఐదుగురు సభ్యులుగా ఏర్పడి ప్రతి పట్టభద్రున్ని తట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలన్నారు గత 67 సంవత్సరాలు పాలించిన పాలకులు 67 లక్షల అప్పులు చేస్తే కల్వకుంట్ల కుటుంబం గడిచిన 10 సంవత్సరాలలో 7000 కోట్ల అప్పులు చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు కృషి చేస్తుందన్నారు ఈకార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ముట్నూరి నరేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం సోగ్రాభి సిపిఐ నాయకులు చెన్నా విశ్వనాథం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రేమికుల రోజు-2025...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

స్వచ్ఛమైన తీరును
సాగుతున్న సందేహాలకు
నిర్దుష్టమైన తీరు
సమాజపు సందిగ్ధాలకు
సరియైన కొసమెరుపు
సంకోచం లేని భావ్యం
భవిష్యత్తును జోడించిన
భాషకు అందని
పోలిక లేని మకుటం
పొందని జీవిని
ఊహించలేము
ఊహకందని హద్దులు
అమర్చిన కొలమానం
లేని కొలతలు అమోఘం
రెండక్షరాల పదం
అనుసరిస్తే, ఆచరిస్తే
మగ, ఆడ మూగపు
భావాలు, మెండైన
ఆలోచనలు నిండిన
ముగ్గు పోసుకున్న
జీవితం పేర్చును
బలమైన బంధాల
గూడు తీరును
గుండె చప్పుడును
ధ్వనించును
గుహలలో స్థావరం
తీరిన తీరులా
పక్షులు పరిణయమాడిన
లోతును, భీతిని
తలపించెను
లేనిదిఎక్కడ
ఉండనిదిఎక్కడ
లోకమంతా సంచరిస్తున్న
ప్రకృతి పరమైన
ప్రయోగశాల
పలు ప్రశ్నల
సమాధానపు నీడ
జోడీల జోరుకు
జడల అల్లికల జాడ
జారిన పాలధార
ప్రత్యక్ష సాక్ష్యంఅనే
దారి తప్పుతున్న
దాష్టికానికి
దాసోహమవని
గుండెల చప్పుడు
గమనించాల్సిన
గతి తప్పిన
సోపతి గమనం
గుర్తుఎరగాలి నేటి
ప్రేమికుల మూగ
మనస్సులు
పేలని శబ్దాలు
పేర్చుతున్న
పరువు బండల
సాక్ష్యాలను పరిచయం
ప్రేమికులతనానికి
పోగేసిన పదాలు
ఆలకించాలని ప్రేమతో!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



## మానవాళి మనుగడకు జ్యోతిష్య శాస్త్రమే ఆధారం

జ్యోతిష్య విద్వాన్ బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంక్ శర్మ
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల కు చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ శ్యామ్ సుందర్ శర్మ సిద్ధాంతి చే గణించబడిన విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం సాయంత్రం స్థానిక వెంకటేశ్వర దేవాలయంలో జరిగింది .ఈ సందర్భంగా దైవజ్ఞ శిరోమణి సిద్ధాంత భాస్కర బ్రహ్మశ్రీ ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ పంచాంగ గణితం కంటే సనాతనమైన గణితం మరొకటి లేదని అంతరిక్ష ప్రయోగాలకు కూడా పంచాంగ గణితమే ఆధారమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తన శిష్యుడు ఆవిష్కరణలో పాల్గొనడం గర్వంగా ఉందని శ్యామసుందర్ శర్మ కు దైవజ్ఞ మరియు సిద్ధాంతరత్న బిరుదమును ఇవ్వనైనదని ఆయన తెలిపారు. కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు కీ.శే పాలెపు వెంకటరాజయ్య శాస్త్రి స్మారక పురస్కారమును జ్యోతిష్య విద్వాన్ బ్రహ్మశ్రీ విరివింటి ఫణి శశాంక శర్మ గారికి పాలెపు రాజేశ్వర శర్మ మరియు వారి కుటుంబ సభ్యులు అందించారు.ఫణి శశాంక శర్మ ని జ్యోతిర్విద్యా రత్నాకర అనే బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫణి శశాంక శర్మ గారు మాట్లాడుతూ జ్యోతి శాస్త్ర మూలాలు తెలియకుండా జ్యోతిష్యం చెప్పడం దోషమని తెలిపారు. పంచాంగ గణితం చేయడం అనేక అంశాలతో కూడుకున్నదని నిరంతర సాధన అవసరమని ఆయన తెలిపారు .అలానే శృంగేరి జగద్గురువుల ఆశీస్సులు పొందిన శ్యామసుందర సిద్ధాంతి గారి పంచాంగం ఈ ప్రాంతంలో ప్రాచుర్యంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన శృంగేరి శారదాపీఠం ఉభయ రాష్ట్రాల సంచాలకులు బ్రహ్మశ్రీ పసర్లపాటి బంగారయ్య శర్మ మాట్లాడుతూ జ్యోతిష్యం మూఢనమ్మకం కాదని ఆధ్యాత్మికతకు అభ్యున్నతికి పరమార్థ సాధనకు జ్యోతిష్య శాస్త్రమే మూలం అని అన్నారు. పంచాంగ విశిష్టతను గురించి చెప్తూ దృక్ సిద్ధాంతం పూర్వ సిద్ధాంతం విశిష్టతను వివరించారు. బ్రాహ్మణ సేవా పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పాలెపు రామకృష్ణ శర్మ మాట్లాడుతూ శ్యాంసుందర్ శర్మ పంచాంగం రూపొందించడం కోరుట్ల పట్టణానికి గర్వకారణం అని అన్నారు .ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా పరిషత్ ఆధ్వర్యంలో శ్యాంసుందర్ సిద్ధాంతిని ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీభట్ల దత్తాత్రేయ శర్మ, బ్రాహ్మణ సేవా పరిషత్ గౌరవ అధ్యక్షులు సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్య, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల నితిన్ ,ఆర్థిక కార్యదర్శి స్వరాజ్, రామకృష్ణ శాస్త్రి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బారసాల, నామకరణ మహోత్సవంలో పాల్గొన్న బండారి గంగాధర్.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 14 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో మంగలి బలరాం %ద%పద్మ గార్ల కూతురు అరుణ %ద% నవీన్ దంపతుల కుమారుని నామకరణ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్. మరియు బిజిఆర్ యువసేన యువ కిరీటం బండారి సాయి కిరణ్,బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు,మంగలి పాండు,మంగలి దశరథ, గుర్రాల భూపాల్, పిల్లి మణికంఠ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## న్యాయవాదుల విధుల బహిష్కరణ.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

న్యాయవ్యవస్థ పై దాడి అలంపూర్,న్యాయవాదులువిధులుబహిష్కరణ వివరాలలోకి వెలితే గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టులో జరిగిన సంఘటన,న్యాయవ్యవస్థపై దాడిగా భావించి,అందుకునిరసనగాఅలంపూర్,కోర్టున్యాయవాదులుశక్రవారంతమవిధులనుబహిష్కరించారు.అలంపూర్,న్యాయవాదులసంఘంఅధ్యక్షుడుసురేష్,కుమార్,అధ్యక్షతనశుక్రవారంఅలంపూర్,కోర్టులోఈ,సందర్భంగాప్రత్యేకంగాసమావేశమై న్యాయవాదులుఏకగ్రీవంగా తీర్మానం చేసి న్యాయమూర్తిని కలిసి విషయం తెలిపి తీర్మానంకాపీనిఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోన్యాయవాదులు నారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గవ్వల శ్రీనివాసులు, శ్రీమతి రాజేశ్వరి, నాగరాజు యాదవ్,షాబాద్.తిమ్మారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షుడు సురేష్ కుమార్ మాట్లాడుతూ గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టులో ముద్దాయికి విచారణ అనంతరం తీర్పు వెలుబుచ్చుతూ శిక్షను ఖరారు చేస్తూ ప్రకటన చేయడంతో అది జీర్ణించుకోలేని ముద్దాయి న్యాయమూర్తి దాడి చేయడం న్యాయవ్యవస్థపై దాడిగా భావించి తమ విధులను బహిష్కరించినట్లు ఒకప్రకటనలో తెలియజేసారు. భవిషత్ లో ఇలాటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తక్షణమే చేపట్టాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## ఏసీబీకి చిక్కిన గచ్చిబౌలి ఏడీఈ సతీష్



శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 14 (ప్రజాగొంతుక): గచ్చిబౌలిలోని ఎలక్ట్రిసిటీ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోదాలు నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ ఏడీఈ సతీష్ కుమార్ రూ.70 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్?గా పట్టుబడ్డాడు.